PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

Regd. No. M. 1118

(సంపుటం 53 నంబరు 246)

THE ANDHRA PATRIKA

మదరాసు ● శనివారం 10-12-1966 ★★ 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు)

* ఆంధ్ర సచిత్ర వారపత్రిక *
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం తప్పక చదవండి!

స్వతంత్ర జీవనాన్ని, స్వేచ్ఛా వ్యాపారాన్ని
సంపూర్ణ ప్రజాస్వామిక స్వరాజ్యాన్ని వాంఛించే
ఆంధ్రుల తొలి శుభవార్త!
వాహిని
22-12-1966 గురువారంనుండి
స్వతంత్రపార్టీ దిన పత్రికగా వెలువడుతుంది
మేనేజరు "వాహిని", స్వతంత్ర పార్టీ దినపత్రిక,
రాజగోపాలాచారి రోడ్, బడింగ్‌పేట్, విజయవాడ-2

నెల్లూరు, రాయలసీమ జిల్లాలలో శాసనసభ స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు

కేంద్ర ఎన్నికల సంఘానికి ఉపసంఘం సిఫార్సుల వివరాలు

('ఆంధ్రపత్రిక' ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, డిసెంబరు 9.

కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘం ఆంధ్ర కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించడానికి నియమించిన మొరార్జీ, చవాన్ పాటిల్ సంఘము నెల్లూరు రాయలసీమ జిల్లాలలో శాసనసభ స్థానాలకు ఈ క్రింది సిఫార్సులు చేసినట్లు తెలుస్తున్నది.

నెల్లూరు జిల్లా

దర్శి చిరసిల వెంకటరమణారెడ్డి యం. యల్ ఏ
పొదిలి కాటూరి రాయణస్వామి యం యల్ ఏ
కందుకూరు పంచామాతు వెంకటరామయ్య (మాజీ ఉపమంత్రి)
కొండాపురం పేమ రెడ్డి వెంకటరెడ్డి యం. యల్ ఏ
ఉత్తమూరు ఆనేం పంతి రెడ్డి యం యల్ ఏ
రాపూరు ఏ పి సుబ్బారెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి
వేపల్లి నరసదాసు (మాజీ యం పి)
గూడూరు పి సిద్ధయ్యనాయుడు యం యల్ ఏ
సుళ్ళూరుపేట యం మునుస్వామి యం యల్ ఏ
వెంకటగిరి అల్లం కృష్ణయ్య, యం ఎల్.ఏ.
కావలి జి పి కొండయ్య (శ్రీ కొండయ్య అంగీకరించే పక్షములో)
వెంకటగిరి వెన్నె కంటి రాఘవయ్య
అల్లూరు, కవిగిరి, ఉదయగిరి ఇంకా తే లేదు

చిత్తూరు జిల్లా

వాయల్పాడు పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి (ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు యం ఎల్ ఏ)
కాళహస్తి ఎం రామిరెడ్డి (విద్యామంత్రి)
సత్యవేడు తంబూరా బాలకృష్ణయ్యయం యల్ ఏ
పుత్తూరు రాయణ డ్డి పి శె యం. యల్ ఏ
బంగారుపాళెం పి శింగారయ్య యం యల్ ఏ
కుప్పం డి రామబ్రహ్మం (మాజీ యం. యల్ ఏ)
పలమనేరు యం యం రత్నం
పుంగనూరు వి రామస్వామి డ్డి యం యల్ ఏ
మదనపల్లి మాతిరామకృష్ణయ్య
తంబళపల్లి శ్రీమతి టి యస్ అనసూయ దేవి
పీలేరు బి వి చంద్రశేఖరరెడ్డి
తిరుపతి పి ఎస్ సురవా డ్డి
చిత్తూరు ఇంకా తే లేదు

కడప జిల్లా

పులివేందు పి బసిరెడ్డి (మాజీ యం యల్ ఏ)
రైల్వేకోడూరు వెంకటయ్య
రాజంపేట పి పార్థసారథి
రాయచోటి యం ఆర్ కృష్ణారెడ్డి
లక్కిరెడ్డిపల్లి ఆర్ రాజగోపాల్ రెడ్డి
కడప హాజీ మహమ్మద్ రహంతుల్లా
పొద్దుటూరు ఎస్ పి నారాయణరెడ్డి
జమ్మలమడుగు తాతిరెడ్డి నరసింహారెడ్డి యం యల్ ఏ
కమలాపురం వడ్డమాని వెంకటరెడ్డి యం యల్ ఏ
ప్రొద్దుటూరు ఇంకా తే లేదు

కర్నూలు జిల్లా

ఆదోని టి జి తిమ్మయ్యనెట్టి యం యల్ ఏ
ఎమ్మిగనూరు పి ఒ. సత్యనారాయణరాజు యం యల్ ఏ
పత్తికొండ కె బి వరదప్ప ఎం ఎల్ ఏ
కోయిలకుంట్ల బి వి సుబ్బా డ్డి (మాజీ సభ్య సభాపతి)
ఆళ్లగడ్డ సోముల సుబ్బారెడ్డి.
పాణ్యం ఇ అయ్య డ్డి ఎం ఎల్ ఏ
నంద్యాల . పి. బి సదిసాహెబ్
గిద్దలూరు ఈ అరుణారెడ్డి ఎం ఎల్ ఏ
మార్కాపురం కందులఓబులరెడ్డి ఎం ఎల్ ఏ.
ఎర్రగొండపాలెం ఎక్కటి రామయ్య
ఆలూరు, కోడుమూరు, కర్నూలు, దోన్, పందికొట్టూరు వియోజకవర్గాల విషయం ఇంకా తే లేదు

ఈనెల 7 వ తేదీన పతాకదినోత్సవాన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విరాళమిస్తున్న దృశ్యం. పతాకదినం హుండీడబ్బాలు పట్టుకున్నవారు, వరుసగా శ్రీమతి కుమార మంగళం (భారత సర్వసైన్యాధికారి నతీమణి), శ్రీమతి అర్జున్ సింగ్ (భారత విమాన దళాధ్యక్షుడు నతీమణి.)

చంద్రగోళంలో అగ్నిపర్వతాలు

వాషింగ్టన్, డిసెంబర్ 9: చంద్రగోళంలో అగ్నిపర్వతాల వల్లగానీ, మరో శక్తివల్లగానీ, వేడిమి కలదనటానికి నిదర్శనం నవంబరు 20. వ లూనార్-2 ఉపగ్రహం తీసిన ఫోటోవల్ల కనిపిస్తున్నదని అమెరికా అంతరిక్షయాన సంస్థ ప్రకటించింది. ఈఫోటో చంద్రగోళం అవతలి వైపును 900 మైళ్ల ఎత్తునుంచి దూరపుతో ఆ గోళంలో సుమారు 80,000 చ మైళ్ళ ప్రాంతం ఇందులో కనిపిస్తోంది.

శ్రీమతి గాంధీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8: ప్రధాని శ్రీమతి గాంధీకి కొద్దిగా వైద్యం చేయటంవల్ల ఆమె నేడు నగరంలో తమ కార్యక్రమాలన్నీ రద్దు చేసుకున్నారు.

తెలంగాణా జిల్లాలలో కాంగ్రెసు అభ్యర్థులు

న్యూఢిల్లీ, డిసెంబరు 8 నాయకత్రయం కేంద్ర ఎన్నికల సంఘానికి తెలంగాణా జిల్లాలకు ఈ క్రింది అభ్యర్థులను సూచించినట్లు తెలుస్తోంది—

హైదరాబాద్ జిల్లా

పర్వీ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి (ఆర్థిక మంత్రి)
తాండూరు అహమ్మద్ షరీఫ్
వికారాబాద్ అరిగె రామస్వామి యం ఎల్ ఏ
చేవెళ్ల కొండా గోపి రెడ్డి.
ఇబ్రహింపట్నం డాక్టర్ యం యస్ లక్ష్మీనరసయ్య (పంచాయతి రాజ్యమంత్రి)
ముషీరాబాద్ టి అంజయ్య
మహారాజగంజ్ కిత్తూరు వీరయ్యగుప్త యం యల్ ఏ
శేరలింగంపల్లి బి వి గురుమూర్తి (ప్రవాసాఖ మంత్రి).
అసిఫ్‌నగర్. యం. యం. హాషిం, యం యల్ ఏ.
కీకారంబాగ్ మీర్ అక్బర్ అలీఖాన్ (హైదరాబాద్ నగర మేయర్)
మలక్‌పేట శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి (మాజీ నగర మేయరు)
యాకుత్పురా యం. ఎ రషీద్ యం యల్. ఎ.
చార్మినార్ మీర్ అహమ్మద్ అలీఖాన్ (పోలీసుశాఖ మంత్రి)
సికింద్రాబాద్ కె ఎస్ నారాయణ యం యల్ ఏ
సికింద్రాబాద్ కంటోన్మెంటు వి రామారావు, యం యల్ ఏ
మెదక్: శ్రీమతి సుమిత్రాదేవి, యం యల్ ఏ
గగన్ మహల్ వియోజకవర్గం గూర్చి ఇంకా తే లేదు.

మెదక్ జిల్లా

పిద్దిపేట పి వి రాజేశ్వరరావు (మాజీ యం యల్ ఏ)
జహీరాబాద్ సైయద్ అజీజ్ పాషా యం. యల్ ఏ
నర్సాపూర్ కె రంగారావు యం ఎల్ ఏ
అమరచింత ప్రొఫెసర్ అదం
మక్తల్ రామచంద్రరావు కృష్ణ యం యల్ ఏ
కొడంగల్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం
మహబూబ్‌నగర్, గద్వాల్ వియోజకవర్గాల గూర్చి ఇంకా తే లేదు

నిజామాబాద్ జిల్లా

బాలకొండ జి రాజారాం యం ఎల్ ఏ.
ఆర్మూరు టి లక్ష్మారెడ్డి ఎం ఎల్ ఏ
యల్లారెడ్డి శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి
బన్సువాడ బి శ్రీనివాసరెడ్డి యం యల్ ఏ
జుక్కల్ వాగనాథ్ తమ్మోహర్ యం యల్ ఏ
బోధన్ డాక్టర్ కె వి రెడ్డి యం ఎల్ ఏ
నిజామాబాద్ మీర్జా వహీద్ అహమ్మద్ బేగ్

కరీంనగర్ జిల్లా

మంథ పి వి నరసింహారావు (దేవాదాయ మంత్రి)
పెద్దపల్లి బి రాములు యం యల్ ఏ.
పైదారం ఇ రాములు యం యల్ ఏ
హుజూరాబాద్ పి నరసింగరావు (మాజీ యం యల్ ఏ)
కరీంనగర్ కె. వి నారాయణరెడ్డి యం యల్ ఏ
ఇందుర్తి బొప్పరాజు లక్ష్మీకాంతరావు, యం యల్ ఏ
సనుల పురం బుర్రి రాజారాం యం యల్ ఏ
కరీంనగర్ కె చొక్కారావు మాజీ యం. ఎ యల్ ఏ
బుగ్గారం బి మోహన్ రెడ్డి (మాజీ యం యల్ ఏ
జగిత్యాల కె లక్ష్మీనరసింహారావు యం యల్ ఏ
మెట్పల్లి పి పౌచ్ విజయరంగారావు, యం యల్ ఏ
సిరిసిల్ల జి నరసింగరావు యం యల్ ఏ.
వేములవాడ బి జనార్దనరావు యం యల్ ఏ

వరంగల్ జిల్లా

పర్కాల్ టి హయగ్రీవాచారి (మాజీ యం యల్ ఏ)
జనగాం మహమ్మద్ కమాలుద్దీన్ అహమ్మద్ యం. యల్ ఏ
చెన్నూరు: వెంకటస్వామి ఎర్రబాబారావు యం యల్ ఏ
డోర్నకల్లు మాకల రామచంద్రారెడ్డి (ఆహారశాఖ మంత్రి)
మానుకోట జి మల్లికార్జునరావు యం యల్ ఏ
వర్ధంపేట కె సుదర్శన్‌రెడ్డి
పినపురం శ్రీమతి కనకలక్ష్మి
వరంగల్లు టి హయగ్రీవాచారి యం యల్ ఏ.
హనుమకొండ పర్వతరెడ్డి యం యల్ ఏ
పర్కాల్ ఒక కైలాసం
ములుగు బంగారు నాగభూషణరావు ఎం ఎల్ ఏ
వర్ధన్నపేట వియోజకవర్గాన్ని గూర్చి ఇంకా తే లేదు.

ఖమ్మం జిల్లా

భద్రాచలం కారం కన్నయ్యదొర
బూర్గంపాడు కొమ్మారం రామయ్య
పాల్వంచ పి పిచ్చయ్య
వెంకూర్ జల ఎం వెంకటరావు యం ఎల్ ఏ
మధిర దుగ్గినేని వెంకయ్య యం ఎల్ ఏ
పాలేరు కట్టా శాంతయ్య యం ఎల్ ఏ
ఇల్లెందు గోగినేని సత్యనారాయణరావు
ఖమ్మం వి రామచంద్రయ్య

నల్గొండ జిల్లా

తుంగతుర్తి అవి డ్డి రంగారెడ్డి, యం యల్ ఏ
సూర్యాపేట యం మైసయ్య
హుజూర్‌నగర్ అక్కిరాజు వాసుదేవరావు యం యల్ ఏ
చ కుర్తి సుధాకరరెడ్డి.
నకిరేకల్లు కుమారి కమల
నల్గొండ కాంచనపల్లి వెంకటరామారావు
రామన్నపేట వడ్డేపల్లి కాశీరాం (మాజీ యం పి)
ఆలేరు ఎ ఇన్నారెడ్డి
భువనగిరి కొండ లక్ష్మణ్ బాపూజీ యం యల్ ఏ
మునుగోడు పి నర్సారెడ్డి
దేవరకొండ జి నారాయణరెడ్డి (మాజీ యం యల్ ఏ)

రాష్ట్రపతి రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 8 సోమవారం నుంచీ అస్వస్థంగా ఉంటున్న రాష్ట్రపతి డా సర్వేపల్లి రాధాకృష్ణన్ పరిస్థితి ఖచ్చితంగా నంతృప్తికరంగాలేదు అయిన కోలుకుంటున్నారు

ఒక స్త్రీకి రెండు గర్భకోశాలు

రత్లామ్ (మధ్యప్రదేశ్), డిసెంబరు 8:

రెండు గర్భకోశాలున్న ఒక స్త్రీ యిటీవల రత్లామ్ ఆస్పత్రిలో చేరి ఒక బిడ్డను ప్రసవించింది తల్లీ బిడ్డా క్షేమంగా ఉన్నారు. రెండు గర్భకోశాలు ఉండటం సహజమే. ఆ స్త్రీ వయస్సు 27 సంవత్సరాలు.

రత్లామ్ జిల్లా మెడికల్ ఆఫీసర్ డా టి జి సావంత్ శస్త్రచికిత్స జేసిమాడగా ఆమెకు రెండు గర్భకోశాలున్నట్లు కనిపించింది. ఒకదానిలో పూర్తిగా ఎదిగిన పిండముగా రెండవ దానిలో 'లూపు' కనిపించాయి. ఈ లూపువేసి సంవత్సరం అయినట్లు తేలింది.

అంతరిక్షంలో అణ్వస్త్రాల నిషేధం

ఒప్పందం ముసాయిదాపై అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సుల అంగీకారం

వాషింగ్టన్ డిసెంబరు 9:

అంతరిక్షంలో అణ్వాయుధాల ప్రవేశం మొదలైన విషయాలను నిషేధించే ఒప్పందం ముసాయిదాపై అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సులమధ్య అంగీకారం కుదిరింది.

అధ్యక్షుడు జాన్సన్ ఈ విషయం వెల్లడిచేస్తూ, అమెరికా దీనిని ఆమోదించే మొదటి దేశం కాగలదనే ఆశను ప్రకటించారు.

సమీప అంతరిక్ష ఉపగ్రహం ఈ కుపాయిదాను తయారు చేసింది ఈ సంవత్సరంలో ఆస్ట్రేలియా లేదా మిగతా అంతా దీనికి అంగీకరించినట్లు ఈ సంఘ ప్రతినిధి ఒకరు చెప్పారు

సమీపకాలంలో ఆస్ట్రేలియా సాధారణంగా చైనా అభిప్రాయాన్ని వ్యక్తం చేసేదిగా వుంటుంది అణ్వాయుధాలు గల మిగతా నాలుగు దేశాలూ ఆమోదించి వున్నాయి.

(ఫ్రెంచి, ఈ సంఘంలో సభ్యులు)

అధ్యక్షుడు జాన్సన్ టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో తమ అధికార భవనం నుంచి ఈ విషయాన్ని చేసిన ప్రకటనలో విరాయుధీకరణ కృషిలో 1963 మాస్కో ఒప్పందం తర్వాత ఇదే అత్యంత ప్రధానమైన పరిణామమన్నారు. శాంతికి దోహదం చేసే ఈ ముసాయిదా ఒప్పందాన్ని ఆమోదించే సెనేటుకు కొత్త సంవత్సరం ప్రారంభంలో పంపుతామన్నారు.

1963 మాస్కో ఒప్పందం అణ్వస్త్ర పేలుడు పరీక్షలను, అంతరిక్షంలో, వాతావరణంలో, సముద్రగర్భంలో, జలరాశిలో నిషేధించి వుంది ఆ ఒప్పందాన్ని ఫ్రాన్సు చైనా మినహా మిగతా అణ్వస్త్ర దేశాలూ ఆమోదించి వున్నాయి.

విశాఖపట్నంలో సైన్యాన్ని పిలిపించిన ఉదంతం

రాజ్యసభలో ప్రశ్నలు: ప్రభుత్వ విధానంపై చవాన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: 'అల్పమైన సందర్భాలలో శాంతి భద్రతలు కాపాడటానికి సైన్యం సహాయం కోరరాదన్నది ప్రభుత్వ విధానమని రాష్ట్ర ముఖ్యమంత్రులకు తెలుసునని దేశీయ వ్యవహారాల మంత్రి వై బి. చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శాంతి భద్రతలు కాపాడటంలో వినియోగించబడటం సైన్యానికి ఇష్టంలేదని కూడా ఆయన అన్నారు.

గతనెల మొదటి వారంలో విశాఖపట్నంలో ఉక్కుఫాక్టరీ అందోళన సందర్భంలో సైన్యాన్ని శాంతిభద్రతలు కాపాడటానికి పిలిపించారన్న దానిపై ఈ ప్రస్తావన వచ్చింది.

ప్రజలను భయపెట్టటానికి లేదా ఉక్కు ఫాక్టరీ పర్సాలుపై ప్రభుత్వ నిర్ణయానికి 'మద్దతు'గా సైన్యాన్ని పిలిపించారనేది అబద్ధమని అంతకుముందు శ్రీ భూపేశ్ గుప్త ప్రశ్నకు జవాబుగా దేశీయాంగ ఉపమంత్రి వి. సి శుక్లా అన్నారు.

దానిపై వివరణగా శ్రీ చవాన్ ఇంకా ఇట్లా అన్నారు. సాధారణంగా సైన్యాన్ని 'నిరోధకచర్య'గా పిలిపించటం జరుగుతుంది. సైన్యం సహాయం కావలసిన పరిస్థితి వున్నట్లు పౌర అధికారులు భావించి

(6 వ కాలం చూడుడు)

చైనాలో రెడ్‌గార్డులకూ కార్మికులకూ మధ్య ఘర్షణలు: పలువురి మృతి

మాస్కో, డిసెంబర్ 8 చైనాలోని రెడ్ గార్డ్‌ల వర్గానికీ, కార్మికవర్గానికీ గతవారం జరిగిన తీవ్రమైన ఘర్షణలో కనీసం 13 మంది అయినా మరణించి ఉంటారని సోవియట్ వార్తాసంస్థ టాస్ వెల్లడించింది

తూర్పుచైనాలోని షాంఘాయ్ లోని అధ్యయన సంఘటనలోని కార్మికవర్గానికీ, విప్లవ విద్యార్థులకూ మధ్య జరిగిన ఘర్షణలో 13 మంది మరణించారనీ, వీరిలో చాలామంది కార్మికులేనని పెకింగ్‌నుండి అందిన సమాచారాన్ని టాస్ ప్రకటించింది.

హాంగ్‌కింగ్‌లోని నగరంలో ఆదివారంనాడు జరిగిన ఒక పోటీలో కార్మికులకూ రెడ్ గార్డులకూ మధ్య ఘర్షణజరిగిందనీ 11 మంది మరణించారు. పశ్చిమచైనాలోని ఈనగరపు కార్మికులు ప్రాసిన బహిరంగలేఖలో పైవిషయంచెప్పబడి అయింది

షాంఘైలోని ఒకవార్తాపత్రిక కార్మికులకూ రెడ్‌గార్డులకు మధ్యరెండు రోజులపాటు జరిగిన ఘర్షణలో 7గురు మరణించారనికూడ టాస్ వార్తాసంస్థ వెల్లడించింది

ఈ పత్రిక, షాంఘైలోని కమ్యూనిస్టు పార్టీ కమిటీ విధానాన్నే ఆమోదించిన రెడ్‌గార్డులు ఆరోపించారు పోలీసు రెడ్‌గార్డులపేర పార్టు తీవ్రంగా విమర్శించారు.

(4వ కాలం తరువాయి)

నప్పుడు అవసరమైతే వినియోగానికి సైన్యాన్ని సిద్ధంగా వుంచుతారు. సైన్యాన్ని కదిలించటం జరిగితే అది ఒక రోజున, లేదా సందర్భంలో అవసరమై సందునసే శాంతి, సంసిద్ధంగా వుంచేందుకు జరుగుతుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి కోరికననుసరించి శ్రీ అమృతరావు నిరాహారదీక్ష విరమించిన సమయంలో సైన్యాన్ని పిలవవలసిన అవసరమేమిటని శ్రీ భూపేశ్ గుప్త ప్రశ్నించారు.

పౌర అధికారుల అభ్యర్థనపై ఆంధ్రప్రదేశ్‌లో వేలాకోట్ల పున్నకొంత సేనను విశాఖపట్నానికి పంపటం జరిగిందనీ, తర్వాతి దానిని ఉపసంహరించటమైనదనీ శ్రీ శుక్లా అన్నారు.

విశాఖపట్నం పాలనా అధికారాన్ని స్వీకరించిన వారాదళ సిబ్బంది ప్రజలను చిత్రహింస చేశారనే శ్రీ లోకనాథ్ మిశ్రా ఆరోపణ పూర్తిగా సత్యదూరమన్నారు శ్రీ శుక్లా అన్నారు.

పాఠకులకు మనవి

ప్రస్తుతం మనదేశంలోని అన్ని వార్తాపత్రికలు అనేకసమస్యలను ఎదుర్కొంటూ పత్రికా ముద్రణ జరుపవలసి వస్తూన్నది వార్తాపత్రికలకు కావలసిన న్యూస్ ప్రింటు వెల అధికమగుటయే గాక పత్రికల ఉత్పత్తికగు ఇతరఖర్చులు గూడావిపరీతముగ పెరిగిపోయినవి కనుక పత్రికల వెలలు ఎక్కువ చేయుట అత్యవసరమైనది

1-1-1967 వ తేదీ నుంచి 'ఆంధ్రపత్రిక' చందా రేట్లు యీ దిగువ వివరించిన విధంగా యుంటాయి. పాఠకులు, న్యూస్ ఏజెంట్లు ఎప్పటివలెనే మాతో సహకరించవలసినదిగా కోరుచున్నాము

చందా రేట్లు ఈ క్రింది విధముగా యుంటాయి
ప్రస్తుత చందా మొత్తములు 1-1-67 నుంచి కొత్త రేట్ల కనుగుణంగా సవరించబడుతాయి

	రూ పై
ఆంధ్రపత్రిక దినపత్రిక 1కి ...	0-12
,, ఆదివారం సంచిక 1కి	0-15
విమానంద్వారా భారతదేశం లోపల	
దినపత్రిక 1కి	0-16 పై.
ఆదివారం సంచిక	0-20 పై.

చందా వివరాలు

	పోస్టుద్వారా రు పై.	ఏజెంటుద్వారా రు పై
1 సంవత్సరము ...	51—00	44—00
6 నెలలు ...	25—50	22—00
3 నెలలు ...	12—75	11—00
1 నెల ...	4—25	3—75

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

పుస్తకములు

A Dictionary of Idioms & Phrases Rs 1-50 Selected proverbs 50 N P Model Essays. 50 N P. పోస్టేజి అదనము A S MCNEY & CO, (A,P) 24 Veerasami Pillai St Madras-1

మద్రాసు, 1 అసిస్టెంటు సిటీ సివిల్ జడ్జి కోర్టు

O P No 61 of 1966.

పిటిషనరు వి ఎస్ వాగీశ్వరరావు

రెస్పాండెంట్ వి విజయలక్ష్మి,

వెం 14/87 ఫోర్జ్, కర్నూల (ఒ) దాంపత్య హక్కులను పునరుద్ధరించుటకై దాఖలుచేసిన పై పిటిషన్, విచారణ నిమిత్తము 9-1-67 తేది ఉ 11 గంటలకు తగరుదుపై వాయిదా వేయబడినదనియు, ఆ దినం నీవు కోర్టుకు హాజరై వివాదాంశమీ చెప్పకపోవలో పై పిటిషన్, నీ పరోక్షంలో విచారింపబడి తీర్పునిచ్చి జరుగును

టి ఆర్ ఎస్ చందర్ రావు, పిటిషనరు తరపు అడ్వకేటు

పోలీసు పోయినది

శైక్ ఇమ్రాన్ తండ్రి శైక్ రహీమ్ కాల్పరేషన్ ఆఫ్ ఇండియా : మచిలీపట్నం డివిజనల్ ఆఫీస్ యూనిట్ మెట్రోపాలిటన్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారిచే శ్రీ కొల్లి గోపాలరావుగారి జీతముపై జారీ చేయబడిన నెం 63112202 నెంబరు గల పాలసీ పోయినట్లు నోటీసు వచ్చినందున ఈ ప్రకటన వేసి రాయితీ లగాయతు ఒక నెలలోగా నూ కొట్టి అశ్రద్ధణలు రద్దయినవి దూస్లీకేటు పాలసీ జారీ చేయబడును.

మచిలీపట్నం 8-12-66 } ఎం. రామారావు, డివిజనల్ మేనేజర్.

ప్రకటన

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా ఎం తుర్రు గ్రామ పంచాయితీ విలువ జనవర్గంకు చెందిన దానాలో హైకోర్టు ఒక మనిషి రెండు చోట్ల వోటుచేయుచున్నదని ఇచ్చిన తీరు మీద శ్రీమతి ఆనందర్తి వెంకటసుబ్బమ్మను పీం కోర్టు జరుపుదాఖలుచేయగా కోర్టువారు పైపిల్ కాం నెం 1175/66 క్రింద కేసును 1-12-66 తేదీన admit చేసుకున్నదని తెలియ జేయు టకు వంతసీంచుచున్నాము. వాది తరపున వకీలు పీ రామిరెడ్డి గారు హాజరైనారు

కావులూరి రామమోహనరావు, ఏలమర్రు పంచాయితీ కోర్టు.

ఇమ్మంఏజెంటు to గవర్నమెంట్ కోర్టు లో

O S No 8 of 1966

గొట్టిపర్తి నరసమ్మ—వాది. మరియు గొట్టిపర్తి లక్ష్మీనారాయణశర్మ వగైరా ప్రతివాదులు.

To వడికొప్పుల అగస్త్య పి తాళ్ళగూడెం తాలూకా, ఇల్లెందు, ఖమ్మంజిల్లా

వాది పిర్యాదు ఇతర ప్రతివాదులపైన తన భాగమును పంచి యివ్వవలసిందిగా దావా వేసినది. దావా విచారణ 21—12—66 వారాలు 3 గంటలకు జరుగును. ఆరోజు ఆజ్ఞేయ పబలు స్వయంగా లేక వకీలుద్వారా తాం కోగలవు. లేనిచో దావా ఏకపక్షముగా విచారణ కాగలదు.

ఖమ్మం, 25-11-66 } కె వి కృష్ణమూర్తి, వాది అడ్వకేటు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ పద 1967 ఫిబ్రవరినెల 21 మరియు 22వ తేదీలలో డెహ్రాడూన్‌లోని రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కళాశాలలో (పూర్వపు సైనిక్ స్కూల్) ప్రవేశము నిమిత్తము పరీక్షలు జరుపబడును.

డెహ్రాడూన్‌లోని రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కళాశాలలో బాలుర ప్రవేశము కు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(హైదరాబాద్) సెక్రటరీ వారిచే హైదరాబాద్‌లో 1967 సం ఫిబ్రవరినెల 21, 22 తేదీలలో పరీక్షలు నిర్వహింపబడును. ఈ పరీక్షలు వ్రాత పూర్వకముగను, మౌఖికముగను రెండు విధములుగ వుండగలదు

తల్లిదండ్రులు లేక సంరక్షకులు సాధారణముగా ఆంధ్రప్రదేశ్ నివాసులై వున్న అభ్యర్థులనుండి దరఖాస్తులు (దాఖలు కేటులో) నిర్ణీత ఫారములో అవసరమైన యితర వర్తమానాలతోపాటు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారికి 1967 జనవరి 15 వ తేదీలోగా చేరవలయును రాష్ట్రీయ ఇండియన్ మెడికల్ కళాశాలలో ప్రవేశము కోరుతున్న అభ్యర్థుల వయసు 1—7—1967 నాటికి 11 సంవత్సరములకు తక్కువకాకుండగను 12 సంవత్సరములు పూర్తియై యుండరాదు వయోపరిమితిలో ఎట్టి సడలింపులు ఉండవు రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కళాశాలలో మెడ్యూలు కులములు, మెడ్యూలు తెగల అభ్యర్థులకు రు 1500 లకు బదులు తగ్గింపు రేట్లు పైన సంవత్సరమునకు రు 750 లు చార్జి చేయబడును

దరఖాస్తు ఫారములు కోర్సు మరియు కమిషనుగార్చి యితర వివరములు హైదరాబాద్ (పబ్లిక్ పత్రికలు వగైరాలు అభ్యర్థనపై స్వంత చిరునామాగల 10 పైసల స్టాంపులు అంటించిన కవరు (25 cm × 10 cm) జతపర్చి పంపి సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, గద్వాల్ హౌస్, నాంపల్లి, హైదరాబాద్ వారినుండి పొందవచ్చును అభ్యర్థనలతోపాటు సంతతి చిరునామా కలిగిన స్టాంపులు అంటించిన కవరు జతపరిచి పంపనియెడల పరిశీలించబడవు.

అసియా క్రీడలు :

18 దేశాలకు చెందిన 3 వేల క్రీడాకారుల 'మార్చిపాస్ట్': భారత అథ్లెట్ల అవకాశాలు

బాంకాక్, డిసెంబరు 8 : అయిదవ ఆసియా క్రీడోత్సవాలలో పాల్గొంటున్న 18 దేశాల పతాకాలు నెట్టి ఎదయం యిక్కడి నమస్త ఏర్పాట్లు చక్కగా చేశారు అని తేలుచున్నవి వారి నమాధానం చూచి పోరున్నారు

ఎలుగెత్తిన క్రీడల జాతరలో జరిగిన ఆసియా క్రీడోత్సవాలలో 55 స్వర్ణపతకాలతో మరో 122 పతకాలను 7 బ్రిటిషున్ జపాన్, మళ్లీ అమోఘమైన విజయాన్ని సాధించనున్నవని భావిస్తున్నారు అన్నిదేశాల కంటె జపాన్, 300 మంది క్రీడాకారులతో పెద్ద జట్టు తీసుకువచ్చింది

ద్వితీయ స్థానానికి కొరియా, మలేషియా, తాయ్‌వాన్‌ను పోటాపోటీ పడగలవని యిక భారతీయుల మంచి తీవ్రమైన ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వుంటుందని పులు మూహిస్తున్నారు

భారత అథ్లెట్లు యాపారి మంచి తయారీలో ఉన్నందువల్ల 19 తరాల దాకా గెల్చి కొనగలవని వీరన్నారు అయిదవ ఆసియా క్రీడల సందర్భంలో తాయ్‌లాండ్ రాజు శ్రీ భూమిబలే అతుల్యతేజ రాజభవనం వద్ద నేడు, సూర్యరశ్మి ద్వారా వెలిగించబడిన ఒక కొవ్వొత్తి ద్వారా మంట వెలిగించారు

ఈ క్రీడలలో మూడువేల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు

బాల్ బాడ్మింటన్ గోల్డ్ మెడల్ టోర్నమెంటు

కొత్తగూడెం, డిసెంబరు 9: లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్ (పథమ అఖిలభారత బాల్ బాడ్మింటన్ పోటీ, డిసెంబర్ 13న యిక్కడ ప్రారంభం అవుతుంది

శ్రీ రంగనాథ పరకాలస్వామి అస్తమయం

వేదాంతంలో మహా విద్వాంసులు, బహు గ్రంథ రచయితలు

మైసూరు, డిసెంబర్ 9 శ్రీ పరకాల మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీరంగనాథ పరకాల మహాదేశికులు విస్తృతధ్యాన్లో పరమపదం చేరారు

శ్రీ స్వామివారి వయస్సు 83 సంవత్సరాలు ఈ 4 వ తేదీన శ్రీ స్వామివారు మఠంలో మెట్లు దిగుతూ జారిపడ్డారు. తత్ఫలితంగా తుంటి ఎముక విరిగింది. ఆపరేషన్ జరిగినప్పటికీ వారు కోలుకోలేదు

శ్రీవారి పూర్వాశ్రమ నామధేయం శ్రీమాన్ ఆత్మకూరు రంగాచార్యులు. వారు మహారాజా సంస్కృత కళాశాలలో ఉభయమీమాంసాచార్యులుగా వుండేవారు. 1925 లో పరకాలమఠాధిపతులుగా పట్టాభిషిక్తులైన వారు శ్రీ లక్ష్మీ నృసింహ దివ్య పాదుకాసేవక శ్రీ మదభినవ రంగనాథ బ్రహ్మతంత్ర పరకాల మహాదేశికులు అనే ఆశ్రమ నామధేయం స్వీకరించారు పరకాల మఠాధిపతులు మైసూరు రాజవంశీయులు.

శ్రీవారు విశిష్టాద్వైత వేదాంతంలో పెక్కురచనలు చేసి, అపూర్వ సేవలు చేశారు

గూఢార్థ సంగ్రహ" అనే విశిష్టాద్వైత వేదాంతాన్ని వివరిస్తూన్న గ్రంథం వీరు రచించిన గ్రంథాలలో ఉత్తమోత్తమం నది గాను, ఉత్కృష్టమయినదిగాను పండితులు పరిగణిస్తున్నారు

విస్తృత సాయనకాంక్ష శ్రీవారి తత్వశాస్త్రాన్ని లక్ష్మీ బాలక్ రోడ్, కృష్ణవిలాస్ రోడ్ లలో మైసూరురాజ మర్యాదలతో పూర్తి గౌరవం తర్వాత మఠరథావరణలో సమాధి జరిగింది

చన్నేకొత్తపల్లిహైస్కూల్ కుపీల్డు: చలమత్తూర్ కుజూనియర్ బిర్రు

అనంతపురంజిల్లా దక్షిణమండల గ్రిగ్ పోటీలు

హిందూపురం, డిసెంబర్ 8 నవంబర్ 24 నుంచి 30 వరకు యిక్కడి సేవామందిరం వద్ద నిర్వహింపబడిన అనంతపురంజిల్లా దక్షిణ మండల గ్రిగ్ మెమోరియల్ ఆటల పోటీలలో ఆధిపత్యమైన ప్రజ్ఞ ప్రదర్శించిన చన్నేకొత్తపల్లి హైస్కూలు, అల్ రవుండ్ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నది

అథ్లెట్స్‌లో సీనియర్ చాంపియన్‌షిప్ జేపిక్షి, జూనియర్ చాంపియన్‌షిప్ సేవా మందిరం, స్పోర్ట్స్‌లో సీనియర్ టీమును చన్నేకొత్తపల్లి, జూనియర్ బిరుదు మత్తూర్ హైస్కూళ్లు సాధించాయి

ఫలితాలు (సీనియర్స్) క్రికెట్—1 జట్టు 2 హిందూపురం సేవా హైస్కూల్ ఫుట్‌బాల్—1, హిందూపురం 2 సేవా మందిరం, స్టాఫ్‌బాల్ 1 చన్నేకొత్తపల్లి, 2 తలమర్రి వాలీబాల్—1 జేపిక్షి, 2 అనంతపురం, బాడ్మింటన్ ఈవు, 2 కొడికొండ, కోకో:—1 తన కల్లు, 2 తలమర్రి

జూనియర్స్— కోకో—1 సేవా మందిరం, 2 అమరాపురం, స్పోర్ట్‌బాల్: 1 అమరాపురం, 2 జేపిక్షి, ఫుట్‌బాల్ 1 సేవా మందిరం, —9 జేపిక్షి

దక్షిణ మండలానికి చెందిన 36 హైస్కూళ్లనుంచి దాదాపు 500 మంది విద్యార్థులు పాల్గొన్న ఆటల పోటీకు కొడికొండ చెక్ పోస్టులో గేట్ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ తాతారావు గత మాతం 24 వ ప్రారంభోత్సవం చేశారు

క్రీడల పోటీను హిందూపురం జేలు విద్యా శిక్షణ శిక్షణశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ మహదేవరావు గత 30 వ ప్రారంభించారు ఆరోజు సాయంత్రం శ్రీ కల్లూరు సుబ్బారావు అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో శ్రీ కట్టా లక్ష్మీ నారాయణయ్య, విజేతలకు బహుమతులు అందజేశారు. హిందూపురం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ మల్లాప్పాల్యంగారు ప్రసంగించారు

భారత్‌ను ఓడించటం సులభంకాదు-హోప్‌మన్

మెల్బోర్న్, డిసెంబర్ 8 డిసెంబర్ 26, 27, 28 తేదీలలో ఇక్కడ జరుగనున్న టెస్టింజీ రివుండ్‌లో భారతదేశాన్ని ఓడించటం సులభంకాదని ఆస్ట్రేలియన్ జేమ్‌సన్ జట్టు కెప్టెన్ పాల్ హోప్‌మన్ తెలియజేశారు

ఈయన కలకత్తావద్ద జరిగిన అంతర మండల టెన్నిస్ ఫైనల్లో భారతదేశం, చెన్నై లను 3—2 మ్యాచీలలో ఓడించి ప్రదర్శనంగా వాలింజీ కప్పుండుటో పాల్గొనటానికి అర్హత సంపాదించింది

ఈ పోటీలో అతి కటినమైన జట్టుతో ఆస్ట్రేలియా ఆడగోరుతున్నట్లు హోప్‌మన్ చెప్పారు

భారతదేశంయొక్క శక్తి సామర్థ్యాలను చిన్నబుచ్చు మాదిరిగా లేదని గూడా ఆయన అన్నారు

వారు విజయం గట్టి ప్రత్యర్థులని నేనూ ఆశిస్తున్నాను ఆడబోవుటకు యిది సరియైన కాలమా కోర్టుకు కృష్ణన్ భయపడరు" అన్నారు

కృష్ణన్‌కు మదరాసులో వీరోచిత స్వాగతం

మదరాస్, డిసెంబర్ 8 : కలకత్తాలో జరిగిన ఇండియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటు విజయానికి ప్రధాన కారకుడైన రామనాథన్ కృష్ణన్ నిన్న మధ్యాహ్నం యిక్కడ మీనంబాక్కం విమానాశ్రయంలో దిగినప్పుడు పలువురు మిత్రులు, అభిమానులు, మదరాస్ రాష్ట్ర టెన్నిస్ అసోసియేషన్ ఉద్యోగులు ఆయనకు ఏరోవిమానమైన స్వాగతాన్ని యిచ్చారు.

సంప్రదాయ టెన్నిస్ ఆటగాళ్లు యిరువైపుల వీరబడి కృష్ణన్‌కు టెన్నిస్ రాకెట్లతో గౌరవ వందనం చేశారు

ఆసియా క్రీడలు: భారత టెన్నిస్ జట్టుకు ఎస్. పి. మిశ్రా నాయకత్వం

కలకత్తా, డిసెంబర్ 8 ఆసియా క్రీడోత్సవాలలో పాల్గొనబోతున్న భారత టెన్నిస్ జట్టుకు హైదరాబాద్ ఆటగాడు శ్రీ ప్రేమ్ మిశ్రా నాయకత్వం వహిస్తారు జట్టులో యితర ఆటగాళ్లు—రాధి వెంకటేశం (మద్రాస్) ఎనయ్యర్ (కలకత్తా) శ్రీ ఎస్ ఎస్ కాకర్ మేనేజర్‌గా వెళ్తారు

వాళింజీ రవుండులో ఆస్ట్రేలియాతో జరిగిన భారత జేవీకప్ జట్టులో గూడా మిశ్రా ఉన్నారు జాంకో టెన్నిస్ పోటీ ముగియటంతోనే ఆయన సరాసరి ఆస్ట్రేలియా పోతారు.

జాతీయ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్: 27 న మదరాసులో ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8 డిసెంబర్ 27 న మధరాసులో ప్రారంభం అవుతున్న జాతీయ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలో దాదాపు 250 మంది ఆటగాళ్లు పాల్గొనబోతున్నారు

సింగిల్స్ మొదటివర్గంలోను, ఆంధ్రప్రదేశ్ రెండవవర్గంలోను చేర్చబడ్డాయి

మార్కెట్ ధరలు

హైదరాబాదు విజయవాడ మార్కెట్

హైదరాబాదు, డిసెంబర్ 9

1	తెల్లజీలకర్రలు	
2.	పప్పుజీలకర్రలు	
3.	పచ్చజీలకర్రలు	
4	నువ్వులు	128/130
5	కందులు	80/84
6	ఎర్రకందులు (విత్తన)	75/78
7.	పెసలు	112/115
8	మినుములు	140/145
9	బంగాళదుంపలు	
10.	శనగలు	135/175
11	ఉలవలు	75/78
12	తెల్లజొన్న	80/90
13	మిరప	3 0/490
14.	చింతపండు	125/180
15.	ఉల్లిగడ్డ	43/53
16	గోధుమలు	135/150
17	ఎర్రగోధుమలు	105/110
18	పక్కిగోధుమలు	
19.	కుసుమలు	130/138
20	నువ్వులు	190/240
21	ఇలాయిచ్చి. విత్తుది	140/160
22	ఇలాయిచ్చి పెద్దది	185/195
23	ఆముదాలు	150/155
24	పత్తిగింజలు	72/76
25	మంచిబూరె	39 00
26	పెదకందిపప్పు	117/119
27	చిన్నకందిపప్పు	102/110
28.	మినపప్పు	185/189
29	పెసరపప్పు	148/150
30	శనగపప్పు	
31	పిరిశనగపప్పు	125/128
32	లంకపప్పు	
33.	ధనియాలు	145/225
34.	జీలకర్ర	95/120

వెండి మార్కెట్

హైదరాబాదు డిసెంబర్ 9: నమస్తాంధ్ర లాప్రువులుగారి తంద్రయ్య వెండి బంగారం వర్తకులు సికింద్రాబాదర్ హైదరాబాదు పోస్ట్ నంబర్ 43080

1. వెండి 1 కిలోగ్రాము	3[illegible] 9 00
2 వెండి 10 గ్రాములు	3 65

మద్రాస్ మార్కెట్

మద్రాసు, డిసెంబర్ 9

వెండి ధరలు

వెండికిలోగ్రాం	రు 378 00
వెండి చిల్లరధర 10 గ్రాములకు	3 80

బంగారం ధరలు

(14 క్యారెట్ల బంగారం)

1 గ్రాం చిల్లరగా	9 00
వగల బంగారం 22 కారెట్లు	
1 గ్రాం చిల్లరగా	15.00

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

100 కిలోగ్రాములు రెడీ	రు 380 00

వేరుశనగకాయలు

కొరమాండల్ కిలోగ్రాం	
వామిల్	రు 152 00

ఆముదం

100 కిలోగ్రాం

తిరువత్తూరు	రు 340 00

కొబ్బరినూనె

స్టీలర్ యం యస్	
టిన్ 1 కి 16 0	కి గ్రాం 84 00
అంస్	రు 83 00
రాజా	రు 83 50

వేరుశనగపిండి

—72 కిలోగ్రాములు బస్తా 'ఎక్స్‌పెల్లర్' క్వాలిటీ రు [illegible] 00

విజయవాడ మార్కెట్

విజయవాడ, డిసెంబర్ 9 విజయవాడ రీజనల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ డిపార్టుమెంటు వారు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలుచేయు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220 పౌండులు)

ధాన్యం: నంబర్లు		
1 విజయవాడ	35 25	47 00
2 కాకినాడ		
3 విత్తనాలు		
అక్కుర్లు		
4 విజయవాడ	29 25	39 00
5 తాడేపల్లిగూడెం		
6. కాకినాడ		
7 అముదాలవలస		
పప్పుధాన్యాలు		
8 తాడేపల్లిగూడెం	32 25	43 00
పప్పులు :		
9. అముదాలవలస		
మొలకలోలుకులు		
10 నెల్లూరు	35 25	47 00
పిల్లలిచ్చుట : నంబర్లు	100 కి	
11 విజయవాడ		76 02
12 కాకినాడ		
అక్కుర్లు :		
13 విజయవాడ		63.45
14 తాడేపల్లిగూడెం		
15. కాకినాడ		
16 అముదాలవలస		
పప్పులు :		
17 తాడేపల్లిగూడెం		69 73
18 నంబరు చిత్తూరు		
19. పప్పులు : అముదాలవలస		
20 మొలకలోలుకులు నెల్లూరు		76 02
వేరుశనగ :		
21 కాయలు విజయవాడ		134 78
22 నంద్యాల		
23 ఆదోని		146 75
24 విజయనగరం		131.33
పప్పు :		
25 విజయవాడ		193 75
26 నంద్యాల		
27 ఆదోని		184 00
28 విజయనగరం		1[illegible]6 00
మాను :		
29. విజయవాడ		391 00
30 నంద్యాల		
31. ఆదోని		377.00
32 విజయనగరం		391 00
ఆవరాలు కందులు :		
33 విజయవాడ		120 00
34 గుంటూరు		108 00
35 అముదాలవలస		75 00
విత్తనములు :		
36 విజయవాడ		
37 గుంటూరు		
38 అముదాలవలస		150 00
పెసలు :		
39 విజయవాడ		
40 గుంటూరు		
41 అముదాలవలస		111 50
పప్పులు :		
42 విజయవాడ		
జొన్నలు :		
43 అనంతపురం (తెల్లవి		
44 నంద్యాల (పచ్చవి)		180 00
శెనగలు :		
45 హిందూపురం మొదటిరకం		61 21
46. మూడవరకం		
47 తాడేపల్లిగూడెం 1 వ రకం		130 00
48 2 వ రకం		80 00
49 3 వ రకం		
50 తుని 1 వ రకం		74 40
51 3 వ రకం		99 40
52 విత్తనాలు : మొదటిరకం		92 90
53 మూడవరకం		1236 6
54 అనకాపల్లి : మొదటిరకం		1081 81
55 మూడవరకం		990 82
జీడిపప్పు :		
56 మోలీ: అమెరికన్‌రకం		800 00
57 దేశవాళి		
58. బద్దలు		
59 పప్పుకాయలు		
విత్తన		
60 గుంటూరు జి 2 ఒకటవరకం		
61 జి—2 2 వరకం	350 00	400
62 జి 2 వర్లరకం	330	400
వెన్నెముక పల్లాడు దేశవాళి		
63 గుంటూరులో		
కొబ్బరికాయలు		
(వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
64 విజయవాడ	116 25	
65 రాజాండ్రి	121 00	
66 పాలకొల్లు	106 25	
పసుపు :		
67 దుగ్గిరాలలో కొమ్ములు	108 00	
68 కాన్పూరులో	100 00	
69 దంపలు	109 [illegible]9	
70 ఖిడాలో కొమ్ములు	103 15	
71 దుంపలు	9[illegible] 77	
జనపనార		
72 విజయనగరంలో		
మొదటిరకం	101 66	
73 రెండవరకం	96 00	
74 మూడవరకం	84 00	
75 అమదాలవలసలో మొదటిరకం		
76 రెండవరకం		
77 మూడవరకం		

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, డిసెంబరు 8 మార్చి నాటికి ధరలు వేడు ఇలా ఉన్నవి :

ప్రారంభం ధర	రు. 22 25
క్రితపు ధర	రు. 22.50

ఎగుమతిదారులు చేసుకుంటే బాగుంటుందని శ్రీవిశ్వనాథం చెప్పుట్ల తెలుపుతోంది శ్రీ విశ్వనాథం ఎక్కడుండుండ సాటిచేసినా వాటి ప్రతిపత్తుల పూర్తి సహకారం లభించగలదని శ్రీవిశ్వనాథన్ పంపిణీ తెలుపుతోంది.

దుర్గాపూర్ సంఘటనలు

కమ్యూనిస్టు అధీన కార్మికసంఘం బాధ్యత

న్యూఢిల్లీ, డిసెంబరు 8 దుర్గాపూర్ వివేకానంద అల్లాయిడ్ పెయింట్ కర్మాగారాలో కార్మికులు నమ్మకాలకు తగిన వేతనాలకు ఎదురుచూస్తూ (పొదుపుసమితులు (శీయం డి వెంకటయ్య అధ్యక్షతన సమావేశం ఉసా నియా విశ్వ విద్యాలయం అంతర్జాతీయ అధ్యక్షులు డా రామాన్ వెంకటావధాని ప్రసంగిస్తూ, మతోన్మాదులు హిందూమతాన్ని మతగౌరవమును పరిరక్షిస్తామనీ, జీవితమును అన్నివిధాల దేశానికి దీక్షకల్పించి, పారిశ్రామిక కమిగు పరమాత్మను ధ్యానించాడని అన్నారు మతోన్మాదం అంతరించేదేనే భగవంతుడు ఒక్క దేశానికే (పత్రికా సమావేశం (ప్రదర్శించాయి యుడు (శీయం వెంకటేశ్వర్లుస్వామిగారు ప్రసంగించారు (శీయం విశ్వనాథం వందనసమర్పణ చేశారు.

(శ్రీ దివాకర్లకు సన్మానం

కర్నూలు జిల్లాపరిషత్ మాజీఅధ్యక్షులు (శీ మద్దూరు సుబ్బారెడ్డి (ఎం ఎల్ ఏ) 54 జన్మదినోత్సవసందర్భంగా గత ఆదివారంనాడు (బాహ్మణ కోట్స్‌గూరులో పైమ్యాగాలు అవరణలో (శీదివాకర్ల వెంకటావధానికి సన్మానం జరిపారు పాటశాల తరపున (వధానిపాయుడు (శీఎస్ రామేశ్వరం (శీదివాకర్ల వెంకటావధానికి రు116లు, శాలువను మర్యాదగా వారు (శీభవనమయ్య వందనసమర్పణచేశారు

సమావేశానికి, కర్నూలుజనరలీ అధ్యక్షతన మూపరింటెండెంటు (శీ పీవీ పాణి అధ్యక్షతవహించారు నందికొట్కూరు సమితి అధ్యక్షులు (శీ తిమ్మా రెడ్డి జాతీయసభాకమును ఆవిష్కరించారు. జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు (శీ రామచంద్రరెడ్డి విజ్ఞానశాస్త్ర (పదర్శనను (ప్రారంభోత్సవం జరిపారు.

అనంతపురంలో హర్తాల్

అనంతపురం, డిసెంబర్ 8 : జగద్గురు పూరీ శంకరాచార్య స్వామీ పదంగు మహాపరిషత్ కార్యక్రమం, జాతీయాంచితాన్ని పస్తావించి కేంద్ర (ప్రభుత్వము గోహత్యను నిషేధించాలని, ఆ జీవితమును అన్నివిధాల దేశానికి దీక్షకల్పించి, పారిశ్రామిక కమిగు పరమాత్మను ధ్యానించాడని అన్నారు మతోన్మాదం అంతరించేదేనే భగవంతుడు ఒక్క దేశానికే (పత్రికా సమావేశం (ప్రదర్శించాయి యుడు (శీఎం వెంకటేశ్వర్లుస్వామిగారు ప్రసంగించారు (శీఎం విశ్వనాథం వందనసమర్పణ చేశారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు, ఉ. 7.
మ 1—50, సా. 7.
ఆంగ్లంలో వార్తలు ఉ. 8.
మ 1—30, సా 6, రా. 9

ఆదివారం, డిసెంబర్ 11

హైదరాబాదు-వి

405 4 మీటర్లు

ఉ 6—00 వందేమాతరం 6—10 (విజయవాడనుండి రిలే) 6 45 సూక్తి మంజరి 6—50 వార్తలు 7—15 సంగీత శకలం 7—30 అమరవాణి 7—45 మధుర సంగీతం 8—30 సంగీతామృతం 9—30 శాస్త్రీయ సంగీతం 10—00 సుందరి (శోతలకు 10—30 కన్నడ (శోతలకు 12—30 జవ్వాంశోదియ 1—00 రంగవల్లి 1 40 చిత్రకూటమే 2—00 వాతావరణ సూచన, 2—20 బాలవినోదం 3—00 విజయవాడనుండి రిలే)

సా. 5—30 స్థానిక (ప్రసారాలు 5—35 విజయవాడ 6 00 (ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6—25 ముఖ్య (ప్రసారాలు, విరామ సంగీతం 6 30 వ్యావసాయిక విషయాలు 7—15 దీక్ష 7- 30 మనోహరగానం 7—45 విరామ సంగీతం 8—10 విరామ సంగీతం 8—15 తూనీ పాట 8—20 సరదావాణి 8—30 (శీడీ 9—30 (ప్రసంగం (ఉర్దూ) 9—0 (శోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 9 45 నాటిక ఉర్దూ 10—15 కథ 10 45 11—0 వాతావరణ సూచన (ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

కడప

333 3 మీటర్లు

సా 5—30 నుండి రా 0—00 వరకు

ఆదివారములు మాత్రము

సా 5—30 నుండి రా 11—10 వరకు

విశాఖపట్నం

(322 6 మీటర్లు

సా. 5—30 నుండి రా 10—40 వరకు

83.42 మీటర్లు

ఉ 6—00 ఎలిజ 7—45 (ప్రసార సమాప్తి

(62 50 మీటర్లు)

8—00 ఎలిజ 9—30 వాతావరణ సూచన, (ప్రసార సమాప్తి

(42 02 మీటర్లు)

మ 12—30 పేక్ మధాన్ పాపాన్ కాలేజ్ 1—00 ఎలిజ 2—10 గానమధుర 2—20 ఎలిజ 4—00 (ప్రసార సమాప్తి

సా 5—30 ఎలిజ 7—15 ఎలిజ 9—20 విరామ సంగీతం 9—45 (విజయవాడనుండి రిలే) 10—30 ఎలిజ 10—40 (ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీటర్లు

ఉ 6—00 వందేమాతరం 6—10 భక్తి రంజని 6—45 సూక్తి సుధ 6—50 బజారు ధరలు 6- 55 విరామ సంగీత శకలం 7—30 (హైదరాబాద్ నుండి రిలే) 7—45 హిందీపాట 8—30 బొమ్మరిల్లు

మ 12—30 ఎస్ గోపాల రత్నం 1—00 రంగవల్లి 1—00 వాతావరణ సూచన 3—00 దేశాంతరీయ నాటిక సా 5—30 స్థానిక (ప్రసారాలు 5—35 లలిత సంగీతం విద్యుదవరం 6—05 వాద్యబృందము 6—15 (ప్రాంతీయవార్తలు 6—25 ముఖ్య (ప్రసారాలు, విరామ సంగీతం 6—30 పంటలు 7—15 దీక్ష 7—30 పరమపదానికి—మనోహర పురాణం 7—45 మన సంస్కృతి (ప్రసంగం 7—50 చిత్ర తరంగిణి 8—30 గోపాలరత్నం 9—20 విరామ సంగీతం 9—45 వెంకట సుబ్బారావు పాటలు 10—35 (ప్రసార సమాప్తి

మద్రాసు-ఎ

416 7 మీ ఉ 6—00 నుండి 11—00 వరకు మ. 11—55 నుండి 2—10 వరకు సా 5—30 నుండి రా 2—00 వరకు 60 98 మీ ఉ. 6—0 6—30 నుండి 9—15 వరకు 41 90 మీ మ 11—55 నుండి 2—10 వరకు 60 98 మీ సా 6—40 నుండి రా 11—00 వరకు

ఉ 6—00 వందేమాతరం 6—05 తుది స్పీడ్‌లో 6—3 నేటి కార్యక్రమ వివరణ వాతావరణ సూచన 6—35 ఆర్ తీ వాక్కు 40 ఒకరు ధరణ 6—50 ఒ. మిగు భారతం 6—55 వాద్య సంగీతం 7—30 చిత్ర గానం 8—00 మెల్కిక్షి 8—15 ఓట కె గోవిందరావు 9—15 చిత్తర అరంగం 9—30 పూసపాటి వారి చరిత్ర 10—30 మధుర గీతం మ 11—55 ప్రాంతీయ శీయిదిగల్ 12—00 కీర్తన వల 2—30 (తుది నుండి రిలే) 1—00 ఆర్ మయూరవర్లి 1—30 వాద్యగోష్ఠి 1—45 చిత్రగానం 1—55 వాతావరణ సూచన 1—55 3—00 (శోతలు కోరిన పాటలు 4—00 నాటిక (తమిళం) 4—00 తిరువారూరి ఎస్ శేషురామన్ 5—30 ఆర్ జయలక్ష్మి వీణ 6—0 వాద్యవద్యం 6—05 ప్రాంతీయ శీయిదిగల్ 6—15 శీయిది కురవ్వగల్ 6—20 చిత్రగానం 6—45 ఆర్ మయూర వర్లి 7—30 (తుది నుండి రిలే) 8—00 రూపకం (తమిళం) 8—30 ఆర్ జయలక్ష్మి వీణ 8—55 విరామ సంగీతం 9—00 శీయిది అరంగం 9—30 తిరువనంతపురం

ఎకరాకు 60 మూటల వడ్లు

అనంతపురం, డిశంబర్ 8: ఖరీఫ్ వరిపంట పోటీలో పాల్గొన్న మడకశిర యువకుడు శ్రీ కె. భీమరావు ఇంతవరకు ఎవరూ సాధించని విధముగా 1 ఎకరాకు 46 క్వింటాల్సు అనగా సుమారు 60 మూటలు వడ్లు పండించారు. ఇవి అఖిల భారతములో రికార్డు ఉత్పత్తిగా తెలుస్తున్నది. పెనుకొండ జిల్లా వ్యవసాయాధికారి శ్రీ పిచ్చేశ్వరరావు సమక్షమున పంట కోయబడినది. ఫలితములను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వములకు పంపారు. పంట కోసినప్పుడు పోటీచేసిన ఇతర రైతులు, సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కూడా వున్నారు. శ్రీ భీమరావును అభినందించారు. జిల్లా వ్యవసాయాధికార లైచుంగ్ పరిశోధనలనీమ భూములకు తగియున్నదని, కాబట్టి రానున్న కాబీ పంటలో రైతులు ఈ పరిపంటను యింకా విస్తృతముగా పండించాలని కోరారు.

ప్రజల జీవనప్రమాణం పెంపునకు తీవ్రకృషి

రాజమండ్రి సభలో రెడ్‌క్రాస్‌వంటి సంస్థలకు గవర్నర్ ధానుపిళ్ళే విజ్ఞప్తి

రాజమండ్రి, డిసెంబర్ 8 ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ కుమారధానుపిళ్ళై, ఆయన సతీమణి శ్రీమతి పార్వతమ్మధానుపిళ్ళై మొన్న పాయంకాలం ఇక్కడ ప్రభుత్వ యూజమాన్యంలో గల రంపచోడవరం మిల్లులను సందర్శించారు జిల్లా కలెక్టర్ శ్రీ అనదుల్లా నయీద్, కార్యదర్శి శ్రీ దామెర్ల సూర్యనారాయణస్వామి కూడా వారి వెంట వున్నారు కొత్తగా ఏర్పాటయిన టింబర్ డిపోలు, యంత్రాలకు పాలం భూమిపూజ చేశారు

రంపచోడవరం మిల్లుల జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ టి వి సుబ్బారావు స్వాగతం చెప్పారు శ్రీ ముంతాజ్‌అలీ (కన్సర్వేటర్) కూడా పాల్గొన్నారు

మిల్లుల సిబ్బంది ఒక్క రోజు వేతనం మొత్తం 34 50 రూపాయిలను బీహారు క్షామ బాధితుల సహాయార్థం శ్రీమతి ధానుపిళ్ళైకు అందజేశారు మిల్లులు పని చెస్తున్న తీరును గవర్నర్ దంపతులు పరిశీలించారు.

పిదప వారు దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు శ్రీ అవధరాం రామారావు వారికి స్వాగతం చెప్పారు

పిదప శ్రీమతి పార్వతమ్మధానుపిళ్ళై జిల్లా కోర్టుల వద్దనున్న గల స్థలంలో రెడ్‌క్రాస్ సంస్థ భవనాలకు శంకుస్థాపన చేశారు రెడ్‌క్రాస్ స్థానిక శాఖ కార్యదర్శి శ్రీ జి ఎస్ వేంపతిరావు వివేదిక సమర్పించారు పశ్చిమ కలెక్టర్ శ్రీ వేలుగపాలో అధ్యక్షత వహించారు

బీహార్ క్షామ బాధితుల సహాయార్థం 1000 రూపాయలను విరాళంగా యిచ్చారు

గవర్నర్ శ్రీ ధానుపిళ్ళై స్థానిక రెడ్‌క్రాస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపి జిల్లా రెడ్‌క్రాస్ కృషిలో రాజమండ్రి ప్రముఖ స్థానం వహించినదన్నారు దేశంలోని తక్కువ తీవ్ర సమస్యాన్ని గురించి వివరిస్తూ, ఆరోగ్యాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ రెడ్‌క్రాస్ వంటి సంస్థలు సమాజానికి అవసరమైన సహాయం చేయాలన్నారు.

దేశంలోని జనాభా సంఖ్యను వేయికి 40 నుంచి 25 కు తగ్గించడం కోసం కుటుంబ నియంత్రణ రంగంలోను ఆహార రంగం లోను మరింత ఆసక్తితో కృషి చేయాలన్నారు

శ్రీమతి ధానుపిళ్ళై తన ప్రసంగంలో బాలబాలికలు ఇతోధికంగా రెడ్‌క్రాస్ ఉద్యమంలో చేరాలని ఉద్బోధించారు పంజాబ్ విద్యార్థులు రెడ్‌క్రాస్‌లో చేరి పేదవారి సహాయార్థం రు 20 లక్షలు సేకరించారు వీ, ఆంధ్ర యువజనులు కూడా అలా చేయాలని సూచించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్ ఆర్ మూర్తి వందన సమర్పణ చేశారు (స వి)

ఈ 15 లోగా వేతన సంఘం నివేదిక

కడపజిల్లా ఉద్యోగుల విజ్ఞప్తి

కడప, డిశంబర్ 8 కడపజిల్లా అఖిల ఉద్యోగుల కార్యాచరణసంఘం మొన్న సమావేశమై, ఈనెల 15 వ తేదీలోగా వేతన సవరణ సమర్పించవలసిందిగా వేతనసంఘము ఆదేశించాలని, లేదా వెంటనే ఉద్యోగులకు జీతాలు 25 శాతం తాత్కాలికంగా పెంచాలని ప్రభుత్వము కోరుతూ పత్రికాముఖంగా తీర్మానించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువుభత్యము పెంచాలని, కర్తవ్యపరిత్యాగము కుటుంబ నియంత్రణకు జాతీయస్థాయిలో మాత్రమును రూపొందించాలని, ఉద్యోగులకు వారి అవసర ప్రాతిపదికన కనీస జీతాలు యివ్వాలని, పూర్తిగా క్లోజ్ యూనియన్ పాక్షులను సంజారు చేయాలనికూడా యీ సమావేశం కోరింది

క్రియుతులు వి కృష్ణమూర్తి, లక్ష్మయ్య, జి చంద్రశేఖరం, కె సి ఆం మద్దిరెడ్డిగార్లు ఉపన్యసించారు శ్రీ విజయరాఘవరాజ హర్షాలడుతూ, ప్రస్తుత ప్రభుత్వము బలహీనమైనది అయినందున మొన్న కొంటయులంగా ఎస్ జి ఓ లు జరుపదలచిన పూర్తి సంపును విషేధించిదన్నారు.

సమావేశానికి శ్రీ అర్ వి రాఘవులు అధ్యక్షత వహించారు (ఎ వి)

కృష్ణాజిల్లాలో ఆహార పరిస్థితి విషమం

(స్వకీయ విలేఖరి)

బందరు, డిసెంబర్ 7: కృష్ణా జిల్లాలో ప్రధానమైన విజయవాడకు 3 వేల టన్నుల బందరుకు వెయ్యి టన్నుల బియ్యం మాత్రమే కావలసి ఉంటుంది అయితే ప్రస్తుతం మిల్లులో నిలవలు 1600 టన్నులు ధాన్యం మాత్రమే ఉన్నాయి, ఇందులో అర్ధ 1200 టన్నులు పర్మిట్లకు ఇవ్వవలసి ఉంది. పోగా నిల్వ 400 టన్నులు ధాన్యం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్లు ఈ నెల మొదటివారం నుండి ధాన్యం కొనుగోలు నిలిపివేసినందున ఆహారం విషయంలో జిల్లాలో ప్రజలు ఇబ్బందులకు గురికావడే పరిస్థితి నిర్మాణించింది

ప్రస్తుతం మిల్లులోని నిలవలు విడుదల చేసినా డిసెంబరు 15 వరకు మాత్రమే పని జరుగుతుంది 16 నుండి డిపోలు మూసివేసినా అత్యవసరమైన అవసరము ఉండదు తిరిగి మిల్లర్లు ధాన్యం కొనుగోలుచేసి సివిల్ సప్లయిస్, అధికారులతో సహకరిస్తే తప్ప ఈ సమస్యకు తగు కొలతలు అమలిపజ్జాలు అంటనా చేస్తున్నారు.

ఉత్పత్తి దారులు, చిల్లర వర్తకులకు లాభం పెంచి మధ్య మిల్లర్లను నియంత్రణలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా పరిగణించిందని, ప్రభుత్వ నిర్ణయం ప్రకారము వ్యాపారము సాగిస్తే కొద్దికాలంలోనే మిల్లర్లు భారీ నష్టాలకు గురవటం జరుగుతుందని గత్యంతరం లేక మిల్లర్లు కొనుగోలు నిలిపివేతకు నిర్ణయించుకున్నారు

ఈ కారణాలకు తోడు ఈ మధ్య వచ్చిన అధిక వర్షాలవల్ల చేతికి వచ్చిన పంట (ప్రధాన భాగం నష్టపోయి, కొట్టుకు పోవటం నీటిలో నిలవ ఉండి పాడవటం జరిగినందున మొత్తం మీద ఈ ఏడాది ఆహారపరిస్థితి లోగడకంటే విషమంగా ఉండే సూచనలు కన్పిస్తున్నాయి

రూర్కెలా కర్మాగారం విస్తరణకు పశ్చిమజర్మనీ సహాయం

త్వరలో ఢిల్లీలో మంతనాలు

న్యూఢిల్లీ, డిశంబర్ 8: రూర్కెలా ఉక్కు కర్మాగారం విస్తరణ విషయమై భారత ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడటానికి జర్మనీనుంచి ఉన్నతాధికారులు యిక్కడికి అందుతున్న వార్త బయటపడ్డట్టే తెలుస్తున్నది ఈ వివరాలు ముందు అంగీకారానికి రావలసిన విషయాలను గురించి సమాలోచనలు జరపుతారని, యిట్లా కుదిరిన అంగీకారాలు ప్రాతిపదికగా వివరమైన ప్రాజెక్టు వివేదికను తయారు చేయటానికి పూనుకుంటాయి అంటున్నారు

ఇప్పుడు ఉక్కు మంత్రిత్వశాఖవారి ఆదేశాన్ని పురస్కరించుకొని సమూలా తయారీ వ్యవస్థ, యీ ప్రాజెక్టు వివేదిక వ్యాసంగంలో నిమగ్నమై ఉంది

రూర్కెలా కర్మాగారం విస్తరణకుఅయ్యే డబ్బును యిప్పించగలిగిందని భారతప్రభుత్వం జర్మన్ ప్రభుత్వాన్ని అధికారికంగా అడగలేదని, అయితే బాన్ అధికారులు, ఆయా విస్తరణకోసం అవసరమైన డబ్బును సమకూర్చటానికి గూడా అంగీకరించవచ్చునని తెలియవస్తున్నది

రూర్కెలాలో ఉక్కు ఉత్పత్తిశక్తిని 17 లక్షల టన్నులనుంచి 25 లక్షల టన్నుల వరకు పెంచటానికి వీలుగా యీ విస్తరణ కార్యక్రమం పంకల్పించబడింది

ఈ విస్తరణకయ్యే ఖర్చు మదింపు మొదలైన విషయాలన్నీ ప్రాజెక్టు వివేదికమీద ఆధారపడివుంటాయి. ఈ వివేదిక తయారైన తరువాత దానిని జర్మన్ ప్రభుత్వము, భారత ప్రభుత్వమూ గూడా ఆమోదించవలసివుంటుంది

జర్మనీ సహాయం లేకపోయినానరే, యీ విస్తరణ కార్యక్రమాన్ని కొనసాగించాలనే పట్టుదలతో కేంద్ర ఉక్కు శాఖ ఉన్నట్లు కొన్నివార్తలు ప్రచారంలోకి వచ్చాయి కాని యీ వార్తలు నిజంకాదని అధికారులు చెపుతున్నారు

పోతే రూర్కెలా విస్తరణ వ్యవహారంలో జర్మనీ, దుర్గాపూర్ వ్యవహారంలో బ్రిటిష్ సంస్థలు అనుసరించిన పద్ధతినే అనుసరించవచ్చునట్లు తెలియవస్తున్నది

తూర్పు జర్మనీ పెరవలిలో నాగేంద్రుడు

తణుకు, డిశంబర్ 8 తణుకు తాలూకా పెరవలి గ్రామానికి ఏర్పాటు దూరంలో పోధుమవ్వాతాను (సుమారు గజం పొడవు గంధి) మనంబరు 25 మండి పొలము గట్టున తులసిమొక్క దగ్గర ఉన్నదనీ, అటుయిటూ వెళ్లినా తిరిగి అతు పోమొక్క దగ్గరికివెళ్ళినపుడు కుంటున్నదని మొన్న మాత్రమే పొలం త్రాగినపుడు గ 10 లోజాం లోపే ఆహారం ఎ శేషి అ పొలం కైతు "ఆంధ్రపత్రిక" విలేఖరికి దానిని చూచుటకు వెళ్లినప్పుడు వివరించాడు

అక్కడ ఎత్తుగా వందిరి వెళారు జనం తండోప తండాలుగా జనసందోహం నుండి వచ్చి చూస్తున్నారు కానుకలు అర్పించి వెడుతున్నారు జనంచుట్టూ కూర్చుని భజనలు చేస్తున్నారు అది (తాచు) నిత్యంగా పడుకొని యున్నదని ప్రత్యక్షంగా వెలిపినట్లు నాగేంద్రుడు అన్నభావంతో అనేక మంది దానిని చూచి వెడుతున్నారు (స్వ వి)

రాజధానిలో హత్యారోపణపై ఒకవ్యక్తి అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 8 ఒక హత్యారోపణపై వెడుగు వగర పోలీసులు (క్రైమ్) ఆలిబీన్ అబుబకర్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఒక వెంబంధించి ఇరువ్వ సారీసులు వెతుకుతున్నట్లు తెలుస్తోంది ఆలిబిన్ మనంబర్ 1 వ తేదీన మూసా అనే ఒకవ్యక్తిని, ఒక వివాదం వచ్చి ఏ వందర్భంగా పొడిచినట్లు తెలుస్తోంది

ఆలిబిన్, మూసా జాదంలో స్నేహితులని, డిసెంబర్ 1 వ తేదీన మూసా, తమ రహస్యాలను పోలీసులకు అంగీకరించినట్లు అనుమానం కలిగి ఆలిబిన్ అతన్ని కత్తితో పొడిచాడని చెప్పబడింది

నెత్తురు వరదలతో మూసా రిక్షాలో పోలీసు స్టేషనుకు వెళ్లి ఆలిబిన్‌పై ఆరోపణలు చేయడం జరిగింది, అనంతరం ఉన్మాదియా అనునట్లు తికి వెళ్ళబోతూ, అతను మృతి చెందినట్లు తెలియచేయబడింది

ఆదాయం పన్నుచట్టంక్రింద కంపెనీల నమోదు సమస్య

ప్రత్యామ్నాయం సూచిస్తే పరిశీలించటానికి ఆర్థికమంత్రి చౌధురి సంసిద్ధత

న్యూఢిల్లీ, డిసెంబర్ 8. ఆదాయం పన్ను చట్టంక్రింద కంపెనీల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి పంపిణీకరించిన ప్రత్యామ్నాయము సూచిస్తే సంతోషకరంగా పరిశీలిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌధరి నేడిక్కడ చెప్పారు

ప్రభుత్వ అఖిల భారత పర్యటకుల సభ ప్రారంభిస్తూ, తరచుగా ప్రత్యామ్నాయం పద్ధతిని మారించే ఎడల సీనియారిటీ పరిశీలించగలమని శ్రీ చౌధరి అన్నారు అయితే ఆ మార్గాంతరము సంతృప్తికర స్థాయిదిగా ను, ఆదాయం తగ్గనిదిగాను వుండాలని ఆయన చెపారు

ఆదాయంపన్నుకు సంబంధించి ఫారములు, రిజిస్ట్రేషన్ పద్ధతి శుద్ధ అవసరమని మూడేళ్లు అధ్యక్షుడు శ్రీ మహేశ్ రదయాల్ చేసిన సూచనపై వ్యాఖ్యానిస్తూ మంత్రి ప్రకటన చేశారు ఎక్కువ సంస్థలు ఎక్కువగా భాగస్వామ్య పద్ధతి సంస్థలు ఇది నిరంతర సమస్యగ వుంటున్నదని ఆయన అన్నారు

రెండు రోజులపాటు జరిగే సమావేశానికి దేశవిదేశాలనుండి పర్యటకులు ప్రతినిధులు వస్తున్నారు అదనపు ఎక్సయిజు సుంకము విధించాలని కోరారు

వివిధ రాష్ట్రాలలో కొనసాగిస్తూ పన్ను పన్నుల పద్ధతి వుండవచ్చని అయితే సూచనలు చిత్తశుద్ధి వ్యాధింపుకు హీనంగా వుండగలదని ఆర్థికమంత్రి అన్నారు

రాష్ట్ర విషయాలలో మార్పులు వచ్చుటకు రాజ్యాంగ సంబంధమైన చిక్కులను పేర్కొని ప్రతి ఒక్క వస్తువుకు పెంచిన ఎక్సైజు పన్నుల పరిధిలో వాటిని ఒకే అధికారం లేదా బోర్డు క్రిందకు తీసుకొని రావడంలో సరో చిక్కువుందని ఆయన అన్నారు

కొత్తగూడెంలో కార్మికుల కొట్లాట

అయ్యదుగురి అరెస్టు: ఇద్దరికి గాయాలు

హైదరాబాద్, డిసెంబర్ 7: కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ మధ్య సంఘర్షణ పర్యవసానంగా కొత్తగూడెంలో సోమవారం రాత్రి అయిదుగురిని అరెస్టు చేశారు. ఈ కొట్లాటలో ఇద్దరు గాయపడినట్లు ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన వర్తమానంలో తెలుస్తోంది

కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టు కార్మిక సంఘం ఆలిండియా రెడ్ యూనియన్ కాంగ్రెసుకు ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ జాతీయ కార్మిక కాంగ్రెసుకు అను బందించి వున్నట్లు తెలుస్తోంది. కొట్లాటలో కార్మికులు కర్రలను స్వేచ్ఛగా ఉపయోగించినట్లు తెలుస్తోంది.

ఇనుము మాంగనీసు ఖనిజాల సప్లయికి దీర్ఘకాలిక కంట్రాక్టు

రాజ్యసభలో వాణిజ్యమంత్రి వెల్లడి: చిన్నగనులు మూతపడవని హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8 ప్రభుత్వరంగ ఉక్కుస్థాపక రీతిలు ఇనుము, మాంగనీసు ఖనిజాల సప్లయి గాను ఒకదీర్ఘకాలిక కంట్రాక్టు గురించి హిందూస్థాన్ ఉక్కుసంస్థ, ఖనిజాలు—లోహాల సంస్థ సంప్రతింపులు సాగిస్తున్నవని వాణిజ్య మంత్రి శ్రీ మహాభాయిషా రాజ్యసభలో శ్రీ వంకటపోరిదాసుకు తెలియజేశారు ఈరంగ తృప్తికరమయిన పరిష్కారం సాధించగలమని ఆశిస్తున్నామన్నారు

శ్రీడి తెంగారి ప్రశ్నకుజవాబిస్తూ ఈ కంట్రాక్టు వలన చిన్నగనులుమూతపడవని చెపారు ఎంతఇనుపఖనిజం లేదానికి వచ్చినా కొనగలిగే స్థితిలో ఇనుడుపున్నామని తెలిపారు హిందూస్థాన్ ఉక్కుసంస్థ అవసరములగాక ఎగుమతికార్యక్రమాల నిమిత్తం పెద్దమొత్తాలలో ఖనిజం, ఖనిజాలు—లోహాల సంస్థకు కావలసి వున్నదన్నారు.

శ్రీదాసు ప్రశ్నకు శ్రీ పి సుబ్రహ్మణ్యమిస్తూ ఖనిదారులు ప్రయివేటుకంట్రాక్టర్లతో చేసుకున్న వస్త్రాందాలు చట్ట బద్ధమయినంతవరకు నిలుస్తాయని చెపారు హిందూస్థాన్ ఉక్కుసంస్థ అవసరాలు పెరుగుతున్నందున చిన్నకంట్రాక్టులు మొత్తం కంట్రాక్టులో చేర్పడంలో ఇబ్బంది ఏమీ వుండబోదని మాచించారు చిన్నగనులు మూతపడి కార్మికులు నిరుద్యోగులు కావడం జరుగకుండా తగుశ్రద్ధవహిస్తామని హామీ ఇచ్చారు ఇనుము—మాంగనీసు ఖనిజాలు నిలయిన రాష్ట్రాలు ఎగుమతి కార్యక్రమాలు నిమిత్తం ఖనిజాన్ని కొన్ని వందల సంస్థలు సప్లయి చేస్తున్నవన్నారు.

మునిసిపల్ శాసనం ప్రభుత్వానికికూడా వర్తిస్తుంది

పశ్చిమబెంగాల్ అప్పీలుపై సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7: మునిసిపల్ శాసనములోని నీటిలు పరతులను ప్రభుత్వము కూడా తప్పనిసరి హింసించవలసివుంటుందని సుప్రీంకోర్టువారు నేడు నిర్ణయించారు. కాల్కాలా లేదా కైదు శిక్షనుకూడా విధించవచ్చని అన్నారు

తొమ్మిదిమంది న్యాయమూర్తులతో కూడిన ధర్మపీఠంలో నిలిచిమంది న్యాయమూర్తులు ఈ అభిప్రాయం వెల్లడిస్తూ, కలకత్తా హైకోర్టు తీర్పుపై పశ్చిమబెంగాల్ ప్రభుత్వము పెట్టుకున్న అప్పీలును తోసివేశారు 1951 సంవత్సరపు కలకత్తా మునిసిపల్ చట్టము క్లాజ్ 218 ని ఉల్లంఘించినందుకుగాకలకత్తా హైకోర్టు బెంగాల్ ప్రభుత్వాన్ని శిక్షించి రు 250 ల జరిమానా విధించి ఉన్నారు.

చిన్నగురువలూరు గ్రామంలో కుటుంబ నియంత్రణ శిబిరం

పొద్దుటూరు, డిశంబర్7: చిన్నగురువలూరు గ్రామంలో కుటుంబ నియంత్రణ శిబిరం నిర్వహించబడినది ఈ శిబిరానికి పంచాయతీ సర్పంచ్ శ్రీ పి గిరి వోబుల రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు కుటుంబ నియంత్రణాధికారి శ్రీమతి ఎం పరోజినీ దేవి, నర్సింగ్ అసిస్టెంట్ నర్సులు శ్రీమతి కె. పుష్పవతిదేవి, కల్యాణి పాడ మిక ఆరోగ్య కేంద్రం డాక్టరు శ్రీ ఆర్ రామసుబ్బారెడ్డి యీ శిబిరమును నిర్వహించారు 40 మంది స్త్రీలకు లూప్‌లు అమర్చారు. (స్వ వి)

సుప్రసిద్ధమైన ప్లేయర్స్ వారి నాణ్యతకోసం తీసుకోండి



ప్లేయర్స్ ప్లీస్

నేవీ బ్లూ

మురికి మరకలు చిటికెలో పోతాయి తడిగుడ్డతో తుడిస్తే చాలు.

బాటా బాటా
నీట్ & బ్లాక్
సైజులు 5 నుండి 8 రూ 6.95
9 నుండి 12 రూ 7.95

వేరుగ్గ తుండి, దూకుండి తన్నుండి పడిపోండ మీదకు ఎక్కండి ఆరోగ్యవంతులైన పిల్లలు కొరుకున్నా చెక్కు చెదరని క్రొత్తరకం అద్భుతమైన కోళ్ల జిల్లుడు లభిస్తున్నాయి; బాటా కాండక్ కెమిలాన్ కంటే కింపైన స్టైల్స్‌లో రంగుల్లో మార్చి దాన పిల్లలు ఎగిరి గెంతేలాంటి ఎన్నో రకాలున్నాయి

ఈ కోళ్ల పిల్లలకు అన్ని విధాలా తగినవి దృఢంగా మంచి స్టైల్లో గట్టిగా తుండక స్థానగా వుండి పరిగ్గా పరిపోయి బాగా మన్నుతాయి

పిల్లలకు లభించే కోళ్లలో విన్నుండేవాంగా బాగా మన్నేవి ఇవే ఎందరో వానలో ఎంతలా తొక్కినాసరే అనగ అకారం చెక్కు చెదరక ఎప్పుడూ వంగిపోక్కి వాటిలా వుంటాయి అధునిక సాంకేతిక పరిజ్ఞానంవల్ల ఎండ్ల తరబడి పరిశోధన చేసి కనిపెట్టిన అద్భుతమైన కెమిలాన్ కాంపౌండ్‌వల్ల యిది సాధ్యమైంది.

బాటా కాండక్ మురికి మరకల్ని తూస్తే నవ్వుకాయి తల్లులందరికి ఎంతో ఆనందమైన విషయం కొనాయి క్రింద పెట్టి కడిగేయండి లేక తడిగుడ్డతో తుడవండి అంతే మురికి మరకలు యిట్టే మాయమౌతాయి

మీ పిల్లల్ని మైమరిపించే క్రొత్తరకం కోళ్లను నేడే వాళ్లకు చూపించండి

ఇప్పుడు పిల్లలకు

Bata కాండక్ కెమిలాన్

అద్భుతమైన కొత్తరకం బోళ్లు

రాజా
రెడ్ టాన్ బ్లాక్ & బ్లాక్
సైజులు 5 నుండి 8 రూ 6.95
9 నుండి 12 రూ. 7.95

రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కులతో తెలిగా కొంతమంది తయారుదారులే బాటా నమూనాల ప్రకారం అచ్చితంగా తయారుచేస్తున్నారు

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు సం. కార్తీక మాసము (అమావాస్య) 1966 సం డిసెంబరు 10 శనివారము శుక్లపక్షారంభము 12—2, విశాఖ సా 5—7, వర్జ్యం రా 8—16 నం 10—28 కు.

కు. ఆదివారము డిసెంబరు 11 ఆదివారం అ. చవితి సా 10—13, మూలా సా. 4—2, వర్జ్యం రా. 9—28 నం 11—1 కు

ఆంధ్రపత్రిక

ఆలోచించండి
మనవి యుత్తరాలు అమ్మవలసినవారు తా వారులకు వివి చేయుకునికి
పర్యాయంబు పరమ ధర్మపత్రములెక్కెన్
(మహాభారతము)

శ్రీ విశ్వావసు సం కార్తీక మాసము యోగ శనివారం

కొత్త పార్టీలు ఎందుకు?

కేరళలో కేరళ కాంగ్రెస్ ఏర్పాటు కాంగ్రెస్ చరిత్రలో పెద్ద మలుపు ఇప్పుడు జన కాంగ్రెస్ ఏర్పాటుకు, దీనికీ చాలా పోతువుంది. ఎందుచేత నంటే ఆ కేరళ కాంగ్రెస్ అన్నది ఒక రాష్ట్రంలో కాంగ్రెస్ సిద్ధాంతాలతో గాక పద్ధతులతో అసంతృప్తి చెందిన వారు ఏకదేశంగా ఏర్పాటు చేసుకున్న ఒక రాజకీయపక్షం. ఇప్పుడు జన కాంగ్రెస్ ఇటువంటి బహు కాంగ్రెస్ అసంతృప్తి పరులు ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక ప్రత్యేక రాజకీయ పక్షాల కూడిక. ఇదే ఇప్పట విశిష్టమైన విషయం.

ఇప్పుడు కాంగ్రెస్‌వారిలో ఇంతటి అసంతృప్తి ప్రబలి, వారు వేరే పార్టీ పెట్టుకొని, కాంగ్రెస్‌కు ఎదురుతిరి నిలబడవలసిన అవసరం ఏమివచ్చింది? ఈ పరిస్థితి ఏర్పడ్డానికి కారణం ఎచ్చట వుంది? ఇట్లా ఆలోచించి, కాంగ్రెస్‌పార్టీ స్థితిగతులను పరిశీలనచేస్తే, ఈ కారణం దాన్ని లోపం అందాము - కాంగ్రెస్‌లోనే కన్పిస్తుంది. కాంగ్రెస్ ఒక రైలుపెట్టెలాగా తయారైపోయింది. అందులో ఎక్కడానికి ముందుకు రానివాడిది పాపం; ఎవరికైనా అందులో చోటు వుంటుంది. అదో పుష్పకవిమానం చోటు లేదని వుండదు. రామ్‌మనోహర్ మహారాజా దగ్గరనుంచి అతి సామాన్య జనుడి దాకా అందులో చేరవచ్చు. ఇప్పట ఏ ఒక్కరు కాంగ్రెస్ సిద్ధాంతాలను విశ్వసించి పని చేయవలసిన పని లేదు. ఎందుచేత నంటే, కాంగ్రెస్ అంతిమ ఈ సిద్ధాంతలోపం అలుముకుంటోయింది కాబట్టి.

ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం ఇప్పుడు జరుగుతూ వున్నదిగనుక, ఒకసారి పెట్టుకున్న శ్రుతిసూత్రాలను భంగపరచి వ్యవహరించడం కాంగ్రెస్ లో ఎంతలేక విషయం అయిపోయిందో ఇప్పటికే మాడనచ్చు ఒకప్పుడు వచ్చే ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించేప్పుడు కనీసం మూడువంతు మంది నైనా కొత్తవారిని (ఇది కొత్త రక్తం అన్న నామధేయంతో ప్రచారం జరుగుతూ వచ్చింది) శాసనసభా రంగాల్లోనికి దింపాలనుకున్నారు. అదే విధంగా తీవ్రమైన అరోపణలకు గురి అవుతూ వున్నవారి విషయం కూడా ఒకటి వుంది. ప్రభుత్వానికి పన్నులు ఎగగొట్టేవారి విషయం దేశ శాసనంలోనే పేర్కొనబడివుంది. ఇప్పుడు కాంగ్రెస్ తిరిగున కాంగ్రెస్ పేరున అభ్యర్థులుగా నిర్ణయించబడుతూవున్న వందర్థంలో యీ సూత్రాలు ఎంతవరకు అనుసరించబడుతున్నాయి? ఇప్పుడు కొత్త వారిని తెచ్చే సంగతే విన్పించడంలేదు. "సిట్టింగ్ మెంబర్ల" సూత్రం వచ్చేసింది ఆ మొదట పెట్టుకున్న సూత్రానికి, "ఇప్పుడు పెట్టుకున్న యీ సిట్టింగ్ మెంబర్ల" సూత్రానికి మధ్యవున్న అంతరం ఎంత? కనీసం ఒక సముద్రం అంత వుంటుంది.

ఇప్పట ఆలోచించవలసింది- ఈ "సిట్టింగ్ మెంబర్ల" సూత్రం పరిణామాలను గురించి, కాంగ్రెస్‌లో వర్గాలు అధికం అయిపోయినాయి. ఆ వర్గాలు లేకుండా చెయ్యాలన్నది ఒక పెద్దసూత్రం. ఇప్పుడు "సిట్టింగ్ మెంబర్ల" సూత్రం అంటే, అర్థం ఈ పరిస్థితిని మార్చడంగాని, సూత్రిత నాయకత్వాన్ని పెంపొందించడం గాని కాదు. యథాస్థితిని సంరక్షించడం; ముందుకూడా కొనసాగించడం. అంటే కాంగ్రెస్‌ను పరిస్థితులకు అనుగుణంగా సంస్కరించడం అన్న ఆలోచన ఇప్పట స్థితిలేనిదై పోతున్నది. పైగా ప్రధాన వర్గాలకు కొరుకుడు పడనివారు, గిట్టనివారు వారంతట వారుగా తొలగిపోతూన్నారు వారగూడా రాజకీయ శక్తులే గనుక, పార్టీలు కడుతున్నారు. ఈ తొలగినంత మేరవరకు అయినా కాంగ్రెస్‌లో "కొత్తరక్తం" ప్రవేశిస్తున్నదా అంటే అది కన్పించదు. అటు వంటివని జరక్కుండా కాంగ్రెస్ కేంద్ర ఎన్నికలసంఘం జాగ్రత్త పడుతున్నది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలసంఘం జాబితా విషయంలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం ప్రవర్తనకు ఈ "జాగ్రత్త"యే కారణం అని పిస్తుంది. దీనికోసమే "సిట్టింగ్ మెంబర్ల" సిద్ధాంతం పుట్టినట్లు కన్పిస్తుంది. అప్పుడు రాష్ట్ర కాంగ్రెస్‌లకు ఎన్నికలసంఘాలు, ఆ సంఘాలకు ఎన్నికలు మొదలైన హంగామా ఎందుకని అన్పిస్తుంది.

అయితే ఇంతచేస్తున్న వారికి పార్టీలో ప్రజాస్వామ్యాన్ని హతమారుస్తున్నామన్న ఆలోచన రాలేదా అని అనవచ్చు. వచ్చికూడా వుంటుంది. కానిమన దేశంలో చెప్పేది ఒకటి, చేసేది ఒకటి రాజకీయ జీవనంలో మూలసిద్ధాంతం అయిపోయింది అందువలన ఇక్కడి ఎవరు ఏమి అనుకున్నా, ఎవరు ఏమిచేసినా తప్పులేదేమో అని పిస్తుంది కొందరు ఇది బైసిమాలిన పని అనుకోవచ్చు ఆ అనుకునేవారు బయటికి వెళ్లి వేరే పార్టీలు పెట్టుకోవచ్చు. తప్పేమీ లేదు. కాని వీరు కాంగ్రెస్ వారి ధీమాను ఒక్కదాన్ని గుర్తించాలి ఈ పార్టీలను చీలదీసి, భాగభాగగా తమలో తిరిగి ఐక్యంచేసుకోవచ్చు నన్న దే ఈ ధీమా. ఈ 20 సంవత్సరాల భారతిచరిత్రలో ఇట్లా చాలా చోట్ల, చాలాపార్లు జరిగింది కాబట్టి ఇప్పుడు ఏర్పడుతున్న జన కాంగ్రెస్ వంటి కొత్త పార్టీలు ఆరకం "భీమా"కు గురికాక, లొంగక పనిచేయగల్గితే, అందువల్ల దేశానికి కొంతమేలు జరగవచ్చు.

ఎన్నికలు - కాంగ్రెసుపార్టీ

